సద్వస్తువు

అబ్బ ఈ ముసురేటమ్మా ఇలాక్కమ్మీసింది?
పోనీ సాయి సుధాకర పూర్ణానందా
కాడికెల్దాము రమ్మన్నాడు
కిష్టబావ
అసలు ఈ స్థావర జంగమమైన
దృగ్గోచర జగత్తును శాసించే ఆ
సద్వస్తువును గురించి
మావోడు అమిరికానుండొచ్చేడు
ఏదైనా సూక్ష్మంగా చెప్మన్నాడు
మళ్ళీ అవతల బోల్డు పన్లున్నాయి -
మా కిష్టబావ.

మంగమారిపేట గెడ్డ దెగ్గిర
కిటికీ దించి గెడ్డం గాల్లోకి ఎగురుతుంటె
ఖాళీ కొబ్బరి బొండాలు సముద్రంలోకిసిరీసి
నవ్వీసూరుకున్నాడు
సాయి సుధాకర పూర్ణానంద.

ఎక్కు తడిసిపోతావు
ముందు
బండెక్కమ్మా చెప్తాను
అని నెత్తిమీద రుమాలేస్కోని
నన్ను రామలక్ష్మి 3A
త్రిపుర దెగ్గిర దించీసేడు
ఈయనకాడేటున్నాది ఇంత టియ్యా బిస్కట్లూ
ఏదో ఆయనలాగున్నాడు
మనమిలాగున్నాము
అని రుమాలు పిండుకోని
ఒక్కడూ వానలోన
గండిగుండంకాసెలిపోయేడు
స్వస్వరూప జ్ఞానం కోసం -
ఈ రిటైరోడి కాడ నన్నొగ్గీసి
మా
కిష్టబావ.



(HAPPY BIRTH DAY త్రిపుర)